కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.15, వంకాయ రూ.28, బెండకాయ రూ.40, పచ్చి మిర్చి రూ.28, బజ్జి మిర్చి రూ.20, కాకరకాయ రూ.23, బీరకాయ రూ.55, క్యాబేజీ రూ.18, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.43, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.35, చిక్కుడు కాయ రూ.40, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.37, క్యాప్సికం రూ.53, ఆలుగడ్డ రూ.33, కీర రూ.35, దోసకాయ రూ.16, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.20, కంద రూ.55, ఉల్లిపొరక రూ.40, ఉల్లిగడ్డ రూ.49, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.33, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.30, గుమ్మడి కాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.18-20, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.400, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.40, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.45, పల్లికాయ రూ.60, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

లోక్ అదాలత్‌లో 8942 కేసులు పరిష్కారం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి న్యూ కోర్టు కాంప్లెక్స్‌లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 8942 కేసులు పరిష్కరించినట్లు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాండ్ర రమేష్ తెలిపారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మేడ్చల్-మల్కాజిగిరిలో 4886, రంగారెడ్డిలో 4056 కేసులను రాజీ చేసుకున్నారని పేర్కొన్నారు. పెండింగ్ కేసులను క్లియర్ చేసేందుకు ఏర్పాటు చేసిన లోక్ అదాలత్‌కు పోలీసులు, అడ్వకేట్స్ కృషి చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులకు పరిష్కారం లభించడంతో పలువురు హమ్మయ్యా ఇక పోలీస్‌స్టేషన్, కోర్టు చుట్టూ తిరగాల్సిన పనిలేదంటూ చర్చించుకున్నారు. ఆస్తి తగాదాలు, చెక్‌బౌన్స్ కేసులు, క్రెడిట్ కార్డు సెటిల్‌మెంట్లు, పెట్టి కేసులు, యాక్సిడెంట్, భార్యభర్తల గొడవల కేసులకు న్యాయమూర్తులు క్లియరెన్స్ సర్టిఫికెట్స్ ఇవ్వడంతో ఎంతో మంది బాధితులకు ఊరట లభించింది. లోక్ అదాలత్‌లో ఇచ్చిన తీర్పు తుది తీర్పు కావడంతో కోర్టు బయటకు వచ్చి పలువురు సంతోషం వ్యక్తం చేశారు.



మానం ఆంజనేయులును సన్మానిస్తున్న బ్యాంకు ప్రతినిధులు

మానం ఆంజనేయులుకు ఘన సన్మానం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎమిరిటస్ చైర్మన్ మానం ఆంజనేయులుకు శనివారం కేపీహెచ్‌బీలోని పీఎస్ఆర్ ఎంపైర్ పద్మరాగ ఫంక్షన్‌హాల్‌లో ప్రస్తుత చైర్మన్ చలసాని రాఘవేంద్ర రావు అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. 1983లో చైర్మన్‌గా ఎన్నికై 2013 వరకు పనిచేసి, ఆ తర్వాత నుంచి ఎమిరిటస్ చైర్మన్‌గా కొనసాగుతున్న ఆయన బ్యాకింగ్ సేవల నుంచి పూర్తిగా తప్పుకొని విశ్రాంతి జీవితం ప్రారంభించనున్న నేపథ్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ది విశాఖపట్నం, ది సిటిజన్, ది ఏపీ మహేష్, అగ్రసేన్, నవభారత్ కో-ఆపరేటివ్ బ్యాంక్స్ ప్రతినిధులు హాజరై కోఆపరేటివ్ బ్యాంక్స్ అభివృద్ధిలో మానం ఆంజనేయులు చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ హైదరాబాద్ జోనల్ మేనేజర్ పెద్ది ప్రసాదరావు, కేపీహెచ్‌బీ శాఖ మేనేజర్ చామర్తి శ్రీనివాస్, బ్యాంక్ సంప్రదింపుల కమిటీ సభ్యులు హాజరయ్యారు.



సంక్రాంతి ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

5న కమ్మవారి సంక్రాంతి సంబరాలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్, గూడూరి చారిటబుల్ ట్రస్ట్, కాకతీయ సేవా సమితి మణికొండ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు 2025 జనవరి 5న నిర్వహిస్తున్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీలో శనివారం కమిటీ చైర్మన్ గూడూరు సత్యనారాయణ, కార్యదర్శి మొరకొండ జగన్మోహన్‌రావు, కమ్మ బ్రాహ్మజీ చౌదరి, మందలపు సాయిబాబు చౌదరి సమావేశమై ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. బాచుపల్లి రోడ్డులోని కాసాని జ్ఞానేశ్వర్ గ్రౌండ్‌లో కమ్మవారి సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మందలపు జగదీష్, శివశంకర్, కామేపల్లి సాంబశివరావు, చావ శ్రీనివాసరావు, పాలడుగు శేషారావు, కుదప రామారావు, సూర్యదేవర శ్రీరాం, అన్నె బాబ్జీ, మందలపు శ్రీహరి, బొప్పన హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ సభ్యత్వాలు అందజేస్తున్న నాయకులు

కేపీహెచ్‌బీలో టీడీపీ సభ్యత్వ నమోదు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నందమూరి సుహాసిని అక్క యువసేన అధ్యక్షులు హరి సురేష్‌బాబు ఆధ్వర్యంలో శనివారం కేపీహెచ్‌బీ మహారాష్ట్ర బ్యాంక్ దగ్గర, ఆంజనేయనగర్‌లో టీడీపీ సభ్యత్వ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసి పలువురికి సభ్యత్వాలు అందజేశారు. కార్యక్రమంలో ఐటీడీపీ మాజీ ఉపాధ్యక్షుడు నిమ్మగడ్డ అరూప్, చందర్ రావు, బాచిన సుబ్బారావు, ఆలం శివ, సరస్వతి, యడ్లపల్లి వరుణ్, చింతనిప్పు గోపి తదితరులు పాల్గొన్నారు.



వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావు దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని శనివారం దర్శించుకున్నారు.
హైదర్‌నగర్, ఆంధ్రజ్యోతి


చెరువులో పడి వ్యక్తి మృతి

హైదర్‌నగర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ అలీ తలాబ్ చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. కేపీహెచ్‌బీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చెరువులో మృతదేహం ఉందని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికితీయించారు. మృతుడు నడిగడ్డ తండాకు చెందిన రవి(40)గా గుర్తించారు. చేపలు పట్టేందుకు చెరువు వద్దకు వెళ్లిన రవి ప్రమాదవశాత్తు చెరువులో పడి ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

హౌసింగ్ బోర్డు స్థలాలకు ఫుల్ డిమాండ్

- ఒక్కో సైటుకు పది మంది వరకు పోటీ
- నివాసం స్థలం గజం రూ.1.5 లక్షలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు వీకర్ సెక్షన్.. ఇప్పుడు అత్యంత ఖరీదైన ప్రాంతం. ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా పేరుగాంచిన కేపీహెచ్‌బీ కాలనీ కూకట్‌పల్లి నియోజకవర్గంలోనే అత్యంతంత ఖరీదైన కాలనీగా మారుతోంది. గత ఏడాది వరకు గజం రూ.లక్ష పెట్టి కొంటేనే అబ్బో అంతనా అనేవారు. నేడు రూ.1.5 లక్షలు పెడితేనే గజం స్థలం దొరకడం కష్టంగా ఉందని చెప్పవచ్చు. మెట్రో, బస్, ఎంఎంటీఎస్ ప్రజారవాణ అందుబాటులో ఉండటం, జాతీయ రహదారి ఆనుకొని ఉండటం, షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్, హాస్పిటల్స్ అన్నింటికీ మించి ఐటీ ఉద్యోగులకు దగ్గర కావడంతో ఇక్కడ నివాసం ఉండేందుకు పోటీపడి మరీ ఫ్లాట్స్ కొంటుండటంతో బిల్డర్లు దీన్ని క్యాష్ చేసుకుంటున్నారు.



కేపీహెచ్‌బీ కాలనీ ప్రధాన ముఖద్వారం

మూడు పువ్వులు.. ఆరు కాయలుగా వ్యాపారం

కేపీహెచ్‌బీ మొత్తం 15 ఫేజ్‌లలో విస్తరించి ఉంది. నాలుగు దశాబ్దాల క్రితం పేదల కోసం నో ప్రాఫిట్ నో లాస్ ప్రాతిపదికన ఏపీహెచ్‌బీ ఇండ్లు కట్టించింది. వాయిదాల పద్ధతిలో కిస్తీలు కట్టించుకొని సొంత ఇంటి కలను నెరవేర్చింది. అదే స్థలాలను ఇప్పుడు కోట్లుపెట్టి బిల్డర్లు కొనేస్తున్నారు. వందల సంఖ్యలో రియల్ ఎస్టేట్ ఏజెంట్లు, పదుల సంఖ్యలో బిల్డర్లతో కేపీహెచ్‌బీలో రియల్ వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా నడుస్తోంది. మినీ ఇండియాగా పేరుగాంచిన ఇక్కడ నివాసం ఉండేది 60 శాతానికి పైగా ఏపీ మూలాలు ఉన్నవారే. తెలంగాణతో పాటు ఉత్తరప్రదేశ్, బీహార్, ఒడిషా, కర్ణాటక, మహారాష్ట్ర తమిళనాడు, హరియాణా, ఢిల్లీ ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారు. గేటెడ్ కమ్యూనిటీల్లో ఎక్కువగా నార్త్ ఇండియన్స్ ఎక్కువగా గేటెడ్ కమ్యూనిటీల్లో ఉండేందుకు ఇష్టపడుతున్నారు. ఫేజ్-1 అండ్ 2లో 111 గజాలు, 311 గజాలు ఎక్కువగా ఉండటంతో వీటిని నివాస, వ్యాపార కోణంలో ఆలోచించే వారు ధర ఎంతైనా సరే స్థిరాస్తి కోసం పోటీ పడి కొనుగోలు చేస్తున్నారు. బిల్డర్లు రంగంలోకి దిగకుండా రియల్ ఎస్టేట్ ఏజెంట్లతో ఇంటి ఓనర్లతో మాట్లాడించి పని కానిచ్చేస్తున్నారు. గత ఏడాది వరకు ఎక్కువగా డెవలప్‌మెంట్ కింద అపార్ట్‌మెంట్లు నిర్మించే వారు. ఇప్పుడు ఎంతైనా సరే స్థలం కొనుగోలు చేసి బహుళ అంతస్తు నిర్మాణాలు చేపట్టి ఫ్లాట్స్ విక్రయిస్తూ గతం కంటే ఎక్కువగానే సంపాదిస్తున్నారు. వ్యాపార, వాణిజ్య సంస్థల కోసం గజం రూ.1.75 లక్షలు వెచ్చించడానికి కూడా వెనుకాడటం లేదు. ఈ అవకాశాన్ని రియల్ ఎస్టేట్ ఏజెంట్లు తమకు అనుకూలంగా మార్చుకొని బ్లాక్‌మనీ ఉన్న వారిని గుర్తించి లావాదేవీలు జరిగేలా చూస్తున్నారు. గత ఏడాది కాలంగా కేపీహెచ్‌బీ 15వ ఫేజ్‌లో శరవేగంగా నిర్మాణాలు సాగుతున్నాయి. దీంతో ఆ ప్రాంతంలో అపార్ట్‌మెంట్లు నిర్మించేందుకు బిల్డర్లు ఆసక్తి కనబరుస్తుండటంతో అక్కడ కూడా ధరలు పెరిగాయని చెప్పవచ్చు. కేపీహెచ్‌బీ ఐదు, ఆరు ఫేజ్, ఏడు, తొమ్మిదో ఫేజ్‌లతో పాటు వసంతనగర్, గోపాల్‌నగర్, సర్దార్‌పటేల్‌నగర్, భగత్‌సింగ్‌నగర్, ధర్మారెడ్డి కాలనీ ప్రాంతాల్లో రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్ కట్టేందుకు బిల్డర్లు స్థలాల కోసం అన్వేషిస్తున్నారు. ఏదైనా స్థలం ఇప్పిస్తే లక్షల ఇవ్వడానికి కూడా వెనకాడటం లేదట. దీంతో రియల్ ఎస్టేట్ ఏజెంట్లు నిత్యం జల్లెడ పట్టి వారికి ఇష్టమైన, ఆసక్తి ఉన్న కాలనీలు, ఆయా ఫేస్‌లలో ఉన్న స్థలాల జాబితాను బిల్డర్ల ముందు ఉంచుతున్నారట. ధరలు ముఖ్యం కాదు.. నచ్చితే ఎంతైనా పెట్టి కొనేస్తున్నారట.

అమ్మేది ఒకరు.. కొనేందుకు పది మంది

కేపీహెచ్‌బీ పరిసర ప్రాంతాల్లో ఒకరు అమ్మేవారు ఉంటే దాన్ని పది మంది వరకు కొనేందుకు పోటీపడుతున్నారు. పలుమార్లు కూర్చుంటేనే అమ్మకం, కొనడం జరిగేది ఇప్పుడు ఒకరికి తెలవకుండా మరొకరు ఆ ఇంటి ముందు పార్టీలను తీసుకొని క్యూ కడుతున్నారట. దీంతో గతంలో గజం రూ.1.5 లక్షలు చెప్పిన వ్యక్తి ఇప్పుడు అదే స్థలాన్ని రూ.1.75 లక్షలు చెబుతున్నారట. చాలా మంది రియల్ ఎస్టేట్ ఏజెంట్లు సిండికేట్‌గా మారి పెద్దపెద్ద డీల్స్ చేస్తూ లక్షల సంపాదిస్తున్నారు. దీంతో కొనుగోలు దారుల అవసరాన్ని గుర్తించి విక్రయించేందుకు ఇష్టం లేని వ్యక్తుల నుంచి కూడా అమ్మేలా ప్రోత్సహిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు.

కొనుగోలు దారులు జాగ్రత్త

భూమి పూజకంటే ముందుగానే ప్రీ బుకింగ్ పేరుతో ఎస్‌ఎఫ్‌టీ రూ.6500 వేలకు తగ్గకుండా విక్రయిస్తున్నారు.
- ఏదైనా కారణాలతో అపార్ట్‌మెంట్ నిర్మించకపోతే పరిస్థితి ఏంటి? కొనే ఫ్లాట్ భవిష్యత్‌లో అమ్మాలంటే యూడీఎస్ (అన్ డీవైడెడ్ షేర్) ఎన్ని గజాలు అనేది కూడా చూస్తారు.
- జీ ప్లస్ టూ అనుమతి తీసుకొని ఐదు, ఆరు ఆపైన పెంట్ హౌస్ నిర్మిస్తున్న విషయం మీకు తెలుసా?
- అందరికీ వాహనాల పార్కింగ్ ఉందా? అనుమతులు లేని అపార్ట్‌మెంట్ నల్లా బిల్లు? కరెంట్ మీటరు? ట్రాన్స్ ఫార్మర్? ప్రాపర్టీ ట్యాక్స్? రిజిస్ట్రేషన్ అవుతుందా?
- జాతీయ బ్యాంకుల్లో హోమ్‌లోన్ వస్తుందా ? ఇవన్నీ చూసుకోకుండా కొనుగోలు చేస్తే ఇబ్బందులు పడేది ఎవరు?
- మీ పిల్లల ఉన్నత చదువుల కోసం మీ ఇంటిని తాకట్టు పెడితే ఎడ్యుకేషన్ లోన్ ఇస్తారా ? అన్నది చూసుకోండి.

ముగిసిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుకలు

ఓల్డుబోయినపల్లి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి భవానీనగర్ దుర్గాభవానీ మాత దేవాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు శనివారం ముగిసాయి. మూడు రోజుల పాటు జరిగిన ఈ పూజల్లో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ నర్సింహయాదవ్ దంపతులను బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌గౌడ్, కర్రెజంగయ్య, మక్కల నర్సింగ్ రావు, బలవంత్‌రెడ్డి, బుర్రి యాదగిరి, లలితలను శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు, కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సాయిలు, సుందర్, ఆంజనేయులు, సతీష్‌యాదవ్, వెంకటేశం, శేఖర్‌రమేష్‌యాదవ్, సునంద పాల్గొన్నారు.



కార్పొరేటర్ నర్సింహయాదవ్‌ను సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

శభాష్ క్రైం పోలీస్

- పోయిన సెల్ ఫోన్‌ను గంటలోపే గుర్తించిన పోలీసులు
- కానిస్టేబుళ్లను అభినందించిన సీఐ నర్సింహరాజు

బాలానగర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ర్యాపిడో ఆటోలో మర్చిపోయిన సెల్ ఫోన్‌ను అత్యంత చాకచక్యంగా గంట వ్యవధిలోనే గుర్తించి మహిళకు బాలానగర్ పోలీసులు అప్పగించారు. బాలానగర్ క్రైమ్ కానిస్టేబుల్ ఆనంద్, కృష్ణ తన బృందంతో ర్యాపిడో కాల్ సెంటర్, సెల్ ఫోన్ పోగొట్టుకున్న మీనీ అనే మహిళ ఆధార్ నెంబరు, సెల్‌ఫోన్ ఐఎంఈఐ నంబరు ఆధారంగా గంట వ్యవధిలోనే ఆటోను గుర్తించి బాలానగర్ సీఐ టి. నర్సింహరాజు చేతుల మీదుగా పోట్టుకున్న సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్న మీనాకు అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహరాజు మాట్లాడుతూ ఫిర్యాదు అందిన గంట వ్యవధిలోనే ఆటోను గుర్తించి సెల్‌ఫోన్‌ను రాబట్ట గలిగిన క్రైమ్ కానిస్టేబుల్ ఆనంద్, కృష్ణను అభినందించారు. సెల్‌ఫోన్‌ను ఎవరైన పోగొట్టుకుంటే ఫిర్యాదుతో పాటు ఆధార్‌కార్డు, సెల్ ఐఎంఈఐ నంబరు పోలీసులకు అందజేస్తే పోయిన సెల్‌ను గుర్తించి అందజేస్తామని సీఐ వివరించారు. పోయిందనుకున్న సెల్ ఫోన్‌ను గుర్తించి అప్పగించినందుకు మీన సీఐ నర్సింహరాజు, కానిస్టేబుల్లు ఆనంద్, కృష్ణలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



మహిళకు సెల్ ఫోన్‌ను అప్పగిస్తున్న బాలానగర్ సీఐ నర్సింహరాజు

రేపటి నుంచి ఎన్జీఓస్ కాలనీ నుంచి లింగంపల్లికి

గ్రీన్ ఎలక్ట్రిక్ మెట్రో లగ్జరీ ఏసీ బస్సులు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికులకు మెరుగైన సేవలే లక్ష్యంగా కొత్త రూట్లలో బస్సులు అందుబాటులోకి తీసుకొస్తున్నామని గ్రేటర్ ఆర్టీసీ ఈడీ వినోద్‌కుమార్ తెలిపారు. సోమవారం నుంచి ఎన్జీఓస్ కాలనీ నుంచి లింగంపల్లికి గ్రీన్ ఎలక్ట్రిక్ మెట్రో లగ్జరీ ఏసీ బస్సులు 216 డబ్ల్యూ/300 రూట్‌లో సోమవారం నుంచి అందుబాటులోకి తెస్తునట్లు శనివారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్జీఓస్ కాలనీ నుంచి మొదటి బస్సు ఉదయం 8.15, చివరి బస్సు రాత్రి 9.30 గంటలకు ఉంటుందని, లింగంపల్లి నుంచి ఎన్జీఓస్ కాలనీకి మొదటి బస్సు ఉదయం 5.45కు, చివరి బస్సు రాత్రి 7 గంటలకు ఉంటుందన్నారు. ఈ రూట్లో 30 నిమిషాలకు ఒక బస్సు నడుపుతామన్నారు. ఎన్జీఓస్‌కాలనీ నుంచి బీఎన్‌రెడ్డి నగర్, సాగర్ రింగ్‌రోడ్, మందమల్లమ్మ, అరంఘర్, నానల్‌నగర్ ఎక్స్ రోడ్, దర్గా, ఖాజాగూడ ఎక్స్ రోడ్, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, విప్రో సర్కిల్, వేవ్‌రాక్, ట్రిబుల్ ఐటీ ఎక్స్‌రోడ్ నుంచి లింగంపల్లి వరకు బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు.



ఏసీ మెట్రో లగ్జరీ బస్సు

లింగంపల్లి నుంచి వేవ్‌రాక్‌కు ..

216 డబ్ల్యూ రూట్‌లో లింగంపల్లి నుంచి వేవ్‌రాక్ (వైస్ వెర్సా) వరకు ఏసీ మెట్రో లగ్జరీ షటిల్ సర్వీసులను సోమవారం నుంచి అందుబాటులోకి తెస్తున్నారు. ప్రయాణికులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు షటిల్ సర్వీస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఈడీ కోరారు.. ట్రిబుల్ ఐటీ ఎక్స్‌రోడ్, ఐఎస్‌బీ, విప్రో. ఇన్ఫోటెక్, వేవ్‌రాక్ ప్రాంతాల మీదుగా షటిల్ సర్వీసులు అందుబాటులో ఉంటాయన్నారు.

అనుమానాస్పద స్థితిలో కార్మికుడి మృతి

హైదర్‌నగర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో హోటల్‌లో పనిచేస్తున్న కార్మికుడు మృతి చెందిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఏపీ కడప జిల్లాకు చెందిన పి. హరికృష్ణ (20) కేపీహెచ్‌బీలోని రాయలసీమ హోటల్‌లో రెండేళ్లుగా పనిచేసున్నాడు. హోటల్‌లో పనిచేయించుకున్న హోటల్ నిర్వాహకులు వెంకటసాయి, శరత్‌లు జీతం అడిగితే దూషిస్తున్నారని, కొడుతున్నారని హరికృష్ణ తన తండ్రికి చెప్పుకునేవాడు. ఈ సందర్భంలో హోటల్ నిర్వాహకులు వెంకటసాయి, శరత్‌లు శుక్రవారం సాయంత్రం హరికృష్ణ తండ్రి ఓబన్నకు ఫోన్ చేసి మీ కుమారుడు సంప్‌లో పడ్డాడని ఒకసారి, బాత్‌రూమ్‌లో కాలుజారి పడ్డాడని మరోసారి చెప్పారు. తర్వాత ఫోన్ చేసి మీ కుమారుడు చనిపోయాడని గాంధీ ఆస్పత్రిలో మృతదేహం ఉందని చెప్పారు. తన కుమారుడి మరణానికి హోటల్ నిర్వాహకులు వెంకటసాయి, శరత్‌లు కారణమని మృతుడి తండ్రి ఓబన్న కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

సమయపాలన పాటించని సిబ్బంది

- ఇబ్బందులు పడుతున్న రోగులు

షాపూర్‌నగర్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ ఈఎస్ఐ డిస్పెన్సరీలో సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ఆసుపత్రికి వచ్చిన రోగులు మండిపడుతున్నారు. శనివారం ఆసుపత్రికి వచ్చిన రోగులకు సమయానికి ముందే డిస్పెన్సరీ మూసి ఉండటంతో గేటు వద్ద నిరసన వ్యక్తం చేశారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలో పనిచేసే కార్మికులు నిత్యం ఆస్పత్రికి వస్తుంటారు. ఆస్పత్రి సిబ్బంది సమయపాలన పాటించకుండా రోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఆరు గంటల వరకు సమయం ఉన్నా అరగంట ముందే ఆస్పత్రి గేట్లు మూసేసి వెళ్తున్నారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చిన రోగులు నిరాశతో వెనుతిరగాల్సిన దుస్థితి నెలకొంది.

ఒక్కోసారి ఆస్పత్రికి వైద్యం కోసం వస్తే నెల రోజుల తిరిగినా సిబ్బంది మందులు లేవని తిప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా అధికారులు, సిబ్బంది పనితీరులో మార్పు రావడం లేదంటున్నారు. సిబ్బంది నిర్లక్షంతో పాటు వైద్యులు కూడా సమయపాలన పాటించడంలేదని, నిర్లక్ష్యం విడనాడి పేద కార్మికులకు సకాలంలో సరైన వైద్యసేవలు అందించాలని కోరుతున్నారు.

యూటర్న్‌తో ట్రాఫిక్ జామ్

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎన్‌హెచ్-44 రహదారిపై ఫ్లై ఓవర్ పనులు జరుగుతున్నాయి. దీంతో హైవే పై వాహనదారులు యూటర్న్ తీసుకునేందుకు ఏర్పాట్లు చేశారు. దీంతో దూలపల్లి జంక్షన్ నుంచి వచ్చే వాహనాలు జాతీయ రహదారి 44 నుంచి వెళ్లే వాహనాలు యూటర్న్ దగ్గరగా ఉండడంతో ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఏర్పాటు చేసిన యూటర్న్‌ను ఇంకా ముందుకు ఏర్పాటు చేస్తే, దూలపల్లి నుంచి వచ్చే వాహనాలు అక్కడ నుంచి తిప్పుకొని, సుచి త్రా వైపునకు వెళ్లవచ్చు. కానీ దూలపల్లి చౌరస్తా నుంచి వచ్చే వాహనాలు సుచిత్రా వైపు వెళ్లేందుకు యూటర్న్ దగ్గరగా ఉండటంతో ట్రాఫిక్ జామ్ అవుతుందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. పోలీసులు యూటర్న్‌ను వేరే దగ్గర ఏర్పాటు చేయాలని వాహనదారుల కోరుతున్నారు.



జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్

ఇంధన పొదుపు వారోత్సవాలు

దుండిగల్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన సంస్థ ఆధ్వర్యంలో ఇంధన పొదుపు వారోత్సవాలు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో ప్రారంభమైయాయి. శనివారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు జరుగుతాయని రెడ్కో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మేనేజర్ కె.పవన్‌చంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాన చౌరస్తాలో బ్యానర్లు కట్టడం, కరపత్రాల పంపిణీ చేయడం జరుగుతుందని, ఇంధనం పొదుపుపై పలు సూచనలు, సలహా తెలియచేస్తారని తెలిపారు.



బాధిత కుటుంబ సభ్యురాలికి ఎల్ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసీ అందజేత

హైదర్‌నగర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో లక్షలాది మంది లబ్ధి పొందుతున్నారని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ నడిగడ్డ తండాకు చెందిన వీరేశం అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ. 2.50 లక్షల మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే గాంధీ వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ గొప్పవరమన్నారు. ఖరీదైన వైద్యం చేయించుకోలేని వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని, అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. ప్రజా క్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సీఎంఆర్ఆఫ్ ద్వారా లక్షలాది మంది లబ్ధిపొందుతున్నారని, వైద్యం చేయించకుంటున్నారని పేర్కొన్నారు.



సఫ్దర్‌నగర్‌లోని ఓ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద అధికారులకు సమస్యను వివరిస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

- కార్పొరేటర్ సబీహ బేగం

అల్లాపూర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ సఫ్దర్ నగర్, రాజీవ్‌గాంధీ నగర్‌లలో కార్పొరేటర్ సబీహ బేగం విద్యుత్ శాఖ ఏఈ భీమయ్యతో కలిసి శనివారం పర్యటించారు. ఆయా కాలనీలలో విద్యుత్ సరఫరా, స్తంభాలు వంటి సమస్యలను స్థానికులను కలుసుకుని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబీహ బేగం మాట్లాడుతూ కాలనీల్లో పలు చోట్ల రాత్రిళ్లు అంధకారం ఉంటుందని కొత్త స్తంభాలు ఏర్పాటు అవసరమన్నారు. పలు ప్రదేశాల్లో కొత్త కేబుళ్ళ, ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో సఫ్దర్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, సయ్యద్ రియాజ్, సలీం, రాంబాబు, సలాఉద్దీన్, మల్లేశ్, సల్మాన్, బాబా పాల్గొన్నారు.



డైట్ ప్లాన్ ప్రారంభంలో తహసీల్దార్ జై స్వామి, కార్పొరేటర్ శ్రీనివాస్

విద్యార్థులకు కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం

హైదర్‌నగర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ బాలనగర్ క్యాంపస్‌లో విద్యార్థులకు కామన్ డైట్ ప్లాన్‌ను అధికారులు శనివారం ప్రారంభించారు. కార్యక్రమానికి తహసీల్దార్ జై స్వామితో కలిసి ముఖ్య అతిథిగా హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిని నార్నె, విద్యార్థుల కామన్ మీల్స్ డైట్ ప్లాన్‌ను 40 శాతం, కాస్మెటిక్స్ సంబంధించి 200 శాతం పెంచటం హర్షణీయం అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులకు దంత, వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

మియాపూర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సమాజిక సంక్షేమ కార్యక్రమాలు,సేవలందిస్తున్న సీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం హఫీజ్‌పేట్ డివిజన్ మార్తాండనగర్ మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న 200 మంది విద్యార్థులకు దంత, కంటి పరీక్షలు నిర్వహించారు. ఫౌండేషన్ పాలీ క్లినిక్ సీఈఓ విజయ, డైరెక్టర్ కె.రజని పర్యవేక్షణలో శిబిరంలో 47 మంది విద్యార్థులు పిప్పిపళ్లు, పలువురికి దృషిలోపం ఉన్నట్లు గుర్తించి మందులకు అందజేశారు.



హెల్త్‌కేర్ సమ్మిట్‌లో పాల్గొన్న నిపుణులు

టీహబ్‌లో హెల్త్‌కేర్ సమ్మిట్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): చికిత్సలో వైఫల్యాలను తగ్గించడం, టెలీమెడిసిన్, డిజిటల్ నర్సింగ్, డయాగ్నోస్టిక్స్‌లో ఏఐ వినియోగం తదితర అంశాలపై హెల్త్‌కేర్ రంగంలో నిపుణుల సమాచార మార్పిడి కోసం టీహబ్‌లో హెల్త్‌కేర్ సమ్మిట్ 2024 ప్రారంభించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెల్త్‌కేర్ రంగంలో విభిన్న పరిశ్రమల నుంచి 350 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆవిష్కరణలు, కొత్త సాంకేతికత, ఏఐ వినియోగం, పరస్పర సహకారం, భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చించారు. నైపుణ్యాల కలయిక, ఆలోచనలు, నైపుణ్యం, ఆవిష్కరణలతో ఆరోగ్య రంగం భవిష్యత్తును మార్చాలని సమ్మిట్‌లో పాల్గొన్న నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో దేశ విదేశాలకు చెందిన నిపుణులు, ఆయా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ధర్మపురిక్షేత్రంలో వరికంకులతో అమ్మవారికి పూజలు



విజయదుర్గాదేవి అమ్మవారు

మియాపూర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మియాపూర్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మపురి క్షేత్రంలో విజయదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో అట్టహాసంగా జరుగుతున్న 38వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం శ్రీచక్ర అభిషేకం, అలంకరణ, వేలాది వరికంకులతో సహస్ర నామార్చన, విశేష హోమం, నీరాజన మంత్రపుష్పం జరిగాయి. నిత్యపూజలతో పాటు అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలు చేశారు. సాయంత్రం ప్రముఖ హరికథా భాగవతారణి జయంతి సావిత్రిచే శ్రీ దుర్గా మహత్యం హరికథ గానామృతం, పల్లకీసేవ, పవళింపుసేవ తదితర పూజలు నిర్వహించారు. కాగా ఆదివారం 15వ తేదీన నిత్యపూజలు, అభిషేకాలు, ప్రముఖ అధ్యాత్మికవేత్త డాక్టర్ అనంతలక్ష్మిచే సందేశం, జ్యోతిర్మయి ఆత్మలింగేశ్వరుల దివ్య కల్యాణం, శాంతి మంత్రాలతో ముగింపు జరుగుతుందని కార్యనిర్వాహకులు తెలిపారు.



వ్యాపార కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నాగేందర్ యాదవ్

యువత స్వయం ఉపాధిలో రాణించాలి

భెల్‌కాలనీ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ శ్రీరామ్ నగర్ బీ బ్లాక్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎండీ టెంట్‌హౌజ్‌ను శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ప్రారంభించారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధి, వ్యాపార, వాణిజ్య గృహనిర్మాణాల్లో రాణించాలన్నారు. స్వయం ఉపాధి ఏర్పాటు ద్వారా మరికొందరికి ఉద్యోగావకాశం కల్పించవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యాపారకేంద్ర నిర్వాహకుడు అబ్దుల్ నబీ, పురం విష్ణువర్ధన్‌రెడ్డి, చాంద్‌పాషా, శ్రీరామ్‌నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్‌గుప్తా, సలహాదారులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఈఓ పోస్టులను భర్తీ చేయాలి

- **టీఎస్‌యూటీఎఫ్ హైదరాబాద్ జిల్లా మహాసభ డిమాండ్**

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కామన్ సర్వీస్ రూల్స్‌తో సంబంధం లేని హైదరాబాద్ జిల్లాలో ఖాళీగా ఉన్న డిప్యూటీ ఈఓ, డిప్యూటీ ఈఓఎస్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఈ కుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని టీఎస్‌యూటీ ఎఫ్ హైదరాబాద్ జిల్లా మహాసభ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దోమలగూడలోని టీఎస్ యూటీఎఫ్ భవన్‌లో శనివారం హైదరాబాద్ జిల్లా మహాసభ నిర్వహించారు. సభలో ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, కార్యదర్శి సింహాచలం, రాష్ట్ర అకడమిక్ కమిటీ కన్వీనర్ శారద మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవడానికి ఉపాధ్యాయులు తమ పనితీరును మెరుగుపర్చుకోవాలన్నారు. జిల్లాలోని మహిళా ఉపాధ్యాయులు కూడా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం జరిగే పోరాటాలలో భాగస్వాములు కావాలని కోరారు. ఎన్‌పీఎస్, ఎన్‌ఈపీ-2020 లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్ఞానమంజరి నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. 87 మందితో ఏర్పాటు చేసిన కమిటీలో జిల్లా అధ్యక్షులుగా జి.రాజారావు, ప్రధాన కార్యదర్శిగా ఎ.శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షులుగా కె. రేణు, ఈ. నాగరాజు, కోశాధికారిగా ఆర్. శారదతో పాటు కార్యదర్శులుగా రమేష్ బాబు, మధుసూధన్ రావు, కవిత, బాషా, విశాలి, విద్యావతి, ఉదయ్ కుమార్, రామస్వామి, ప్రభాకర్,ప్రసాద్‌లను ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా వంశీ, సభ్యులుగా జగన్నాథం, వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు.

అనుమానాస్పద స్థితిలో కార్మికుడి మృతి


హైదర్‌నగర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో హోటల్‌లో పనిచేస్తున్న కార్మికుడు మృతి చెందిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఏపీ కడప జిల్లాకు చెందిన పి. హరికృష్ణ (20) కేపీహెచ్‌బీలోని రాయలసీమ హోటల్‌లో రెండేళ్లుగా పనిచేసున్నాడు. హోటల్‌లో పనిచేయించుకున్న హోటల్ నిర్వాహకులు వెంకటసాయి, శరత్‌లు జీతం అడిగితే దూషిస్తున్నారని, కొడుతున్నారని హరికృష్ణ తన తండ్రికి చెప్పుకునేవాడు. ఈ సందర్భంలో హోటల్ నిర్వాహకులు వెంకటసాయి, శరత్‌లు శుక్రవారం సాయంత్రం హరికృష్ణ తండ్రి ఓబన్నకు ఫోన్ చేసి మీ కుమారుడు సంప్‌లో పడ్డాడని ఒకసారి, బాత్‌రూమ్‌లో కాలుజారి పడ్డాడని మరోసారి చెప్పారు. తర్వాత ఫోన్ చేసి మీ కుమారుడు చనిపోయాడని గాంధీ ఆస్పత్రిలో మృతదేహం ఉందని చెప్పారు. తన కుమారుడి మరణానికి హోటల్ నిర్వాహకులు వెంకటసాయి, శరత్‌లు కారణమని మృతుడి తండ్రి ఓబన్న కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ధనుర్మాస ఉత్సవాలకు ఆలయాల ముస్తాబు

- నెలరోజుల పాటు తిర్రుప్పావై ప్రవచనాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు
- భెల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర ఆలయం, రామాలయం, మురళీకృష్ణ ఆలయంలో ఉత్సవాలకు ఏర్పాట్లు



భెల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం



గోదాదేవి అమ్మవారి మూల విగ్రహం



మురళీకృష్ణ స్వామి ఉత్సవ మూర్తులు



రామాలయంలోని సీతాసమేత శ్రీరామచంద్రస్వామి విగ్రహం

భెల్ కాలనీ, డిసెంబరు14 (ఆంధ్రజ్యోతి): భెల్ టౌన్‌షిప్‌లోని శ్రీవేంకటేశ్వర, యోగేశ్వర దేవస్థానంలో సోమవారం నుంచి ధనుర్మాస తిరుప్పావై మహోత్సవాలు ప్రారంభమవుతాయి. శ్రీనివాసుని ఆలయంలో కొలువైన గోదాదేవి అమ్మవారికి నెలరోజుల పాటు ఉదయం, సాయంత్రం నిత్యపూజలతో పాటు విశేషపూజలు, అభిషేకాలను నిర్వహిస్తారు. ఉత్సవాల్లో తొలి రోజున గోదాదేవి అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, సేవాకాల శాత్‌ముర్తై, పాశురం నివేదన గోష్ఠి, విష్ణు సహస్ర నామార్చన నిర్వహిస్తామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. సంక్రాంతి పండుగ వరకూ జరిగే ధనుర్మాస మహోత్సవాలు జనవరి 13న జరిగే గోదాదేవి కల్యాణంతో ముగుస్తాయి.

అమ్మవారికి అత్యంత ప్రీతిప్రదమైన మాసం

ధనుర్మాసం గోదాదేవి అమ్మవారికి అత్యంత ప్రీతిప్రదమైంది. ఈ మాసంలో గోదాదేవి అమ్మవారు లక్ష్మీదేవి అవతారంలో ఉద్భవించి పూజలందుకుంటారని పురాణాలు చెప్తున్నాయి. భక్తితో స్వామివారిని సేవిస్తే ఉత్తమ ఫలితాలను పొందుతారు. ధనుర్మాస వ్రతాన్ని చేస్తే అవివాహితులకు కల్యాణయోగం కలుగుతుందని భక్తుల విశ్వాసం. ధనుర్మాసంలో ప్రతి రోజూ సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఆలయ దర్శనాలు చేస్తే మంచిదని పెద్దలంటారు. ఉత్సవాల్లో భాగంగా దేవస్థాన ప్రాంగణంలోని స్వామివారి మహా మండపంలో ప్రతిరోజూ సాయంత్రం ఆధ్యాత్మిక ప్రవచకులచే తిరుప్పావై ప్రవచనాలు ఉంటాయి. తిరుప్పావై విశిష్టత, ఆచరించాల్సిన నియమాలు, పాటించాల్సిన పద్ధతులపై సందేశాన్ని ఇస్తారు.

ఎంఐజీ కాలనీ రామాలయంలో...

భెల్ ఎంఐజీ కాలనీలోని రామాలయంలో సోమవారం నుంచి ధనుర్మాస తిరుప్పావై మహోత్సవాలను నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్య ప్రాజెక్ట్ సౌజన్యంతో ఈ ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఉదయం శ్రీ గోదా, కృష్ణుల ఆరాధన తిరుప్పావై అనుసంధానంతో కార్యక్రమాలు ప్రారంభమై నెలరోజులు పాటు జరుగుతాయన్నారు. అలాగే, భెల్ ఎంఐజీ కాలనీలోని మురళీకృష్ణ ఆలయంలోనూ ధనుర్మాస ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేశారు.

నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం

- **పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

రాయదుర్గం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకులాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో వసతులు, సమస్యలను పరిశీలించాలని ప్రజాప్రతినిధులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో ఆయన శనివారం గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వసతి గృహంలో సౌకర్యాలు, సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. వసతి గృహాల్లో మరింత మెరుగైన వసతులను కల్పించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామన్ డైట్ మెనూను ప్రారంభించినట్లు తెలిపారు. యూనిఫారం, ప్రిపరేషన్ విధానం, స్టోరేజీ, కిచెన్, డైనింగ్ ఏరియా నిర్వహణ వంటి వాటిని మెరుగుపర్చడంపై దృష్టి సారించామన్నారు. 8 సంవత్సరాల తర్వాత డైట్ చార్జీలను 40 శాతం, 16 సంవత్సరాల తర్వాత కాస్మొటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏకరీతి ఆహార ప్రణాళికను ఏర్పాటు చేశామని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు గ్రంథాలయ డైరెక్టర్ గణప్రష్ ముదిరాజ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వివరిస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ



ఉత్పత్తులను ప్రదర్శిస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ పద్మజారెడ్డి

డి సన్స్ పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శన ప్రారంభం

బంజారాహిల్స్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్‌లోని రోడ్డు నెంబర్ 1 లేబుల్స్ పాప్-అప్ స్పేస్‌లో కొలువుదీరిన డి సన్స్ పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శనను శనివారం పద్మశ్రీ అవార్డు గ్రహీత, భారతీయ కూచిపూడి నృత్యకారిణి డాక్టర్ పద్మజారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విభిన్నమైన హ్యాండ్లూమ్ చీరలతో పాటు పటోలా ఆర్ట్ చీరలు, పటోలా హ్యాండ్లూమ్, సిల్క్ వస్త్రోత్పత్తులను ఒకే వేదికపై ప్రదర్శించడం అభినందనీయమన్నారు. నేరుగా వీవర్ నుంచి వినియోగదారునికి అందించేందుకు ఏర్పాటైన ఈ ప్రదర్శనను ప్రతి ఒక్కరూ సందర్శించి చేనేతకారులను ప్రోత్సహించాలని కోరారు. డి సన్స్ పటోలా ఆర్ట్స్ నిర్వాహకులు భవిన్ మాట్లాడుతూ.. నేత కార్మికులను ప్రోత్సహించడంతో పాటు చేనేత పరిశ్రమకు మార్కెట్‌ను అందించడమే ప్రదర్శన ప్రధాన లక్ష్యమన్నారు. ఈ నెల 22 వరకు కొనసాగుతున్న ఈ ప్రదర్శనలో 10 వేల రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

రేపటి నుంచి ఎన్జీఓస్ కాలనీ నుంచి లింగంపల్లికి

గ్రీన్ ఎలక్ట్రిక్ మెట్రో లగ్జరీ ఏసీ బస్సులు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికులకు మెరుగైన సేవలే లక్ష్యంగా కొత్త రూట్లలో బస్సులు అందుబాటులోకి తీసుకొస్తున్నామని గ్రేటర్ ఆర్టీసీ ఈడీ వినోద్‌కుమార్ తెలిపారు. సోమవారం నుంచి ఎన్జీఓస్ కాలనీ నుంచి లింగంపల్లికి గ్రీన్ ఎలక్ట్రిక్ మెట్రో లగ్జరీ ఏసీ బస్సులు 216 డబ్ల్యూ/300 రూట్‌లో సోమవారం నుంచి అందుబాటులోకి తెస్తున్నట్లు శనివారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్జీఓస్ కాలనీ నుంచి మొదటి బస్సు ఉదయం 8.15, చివరి బస్సు రాత్రి 9.30 గంటలకు ఉంటుందని, లింగంపల్లి నుంచి ఎన్జీఓస్ కాలనీకి మొదటి బస్సు ఉదయం 5.45కు, చివరి బస్సు రాత్రి 7 గంటలకు ఉంటుందన్నారు. ఈ రూట్లో 30 నిమిషాలకు ఒక బస్సు నడుపుతామన్నారు. ఎన్జీఓస్‌కాలనీ నుంచి బీఎన్‌రెడ్డి నగర్, సాగర్ రింగ్‌రోడ్, మందమల్లమ్మ, అరంఘర్, నానల్‌నగర్ ఎక్స్ రోడ్, దర్గా, ఖాజాగూడ ఎక్స్ రోడ్, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, విప్రో సర్కిల్, వేవ్‌రాక్, ట్రిబుల్ ఐటీ ఎక్స్‌రోడ్ నుంచి లింగంపల్లి వరకు బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు.

లింగంపల్లి నుంచి వేవ్‌రాక్‌కు కూడా..

216 డబ్ల్యూ రూట్‌లో లింగంపల్లి నుంచి వేవ్‌రాక్ (వైస్ వెర్సా) వరకు ఏసీ మెట్రో లగ్జరీ షటిల్ సర్వీసులను సోమవారం నుంచి అందుబాటులోకి తెస్తున్నారు. ప్రయాణికులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు షటిల్ సర్వీస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఈడీ కోరారు.. ట్రిబుల్ ఐటీ ఎక్స్‌రోడ్, ఐఎస్‌బీ, విప్రో. ఇన్ఫోటెక్, వేవ్‌రాక్ ప్రాంతాల మీదుగా షటిల్ సర్వీసులు అందుబాటులో ఉంటాయన్నారు.

భెల్ స్టేడియంలో కమ్యూనిటీ క్లీనింగ్ డ్రైవ్

- ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించిన జ్యోతి విద్యాలయ విద్యార్థులు



స్టేడియంలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్న విద్యార్థులు



కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది

భెల్‌కాలనీ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతంటూ శనివారం బీహెచ్‌ఈఎల్ జ్యోతి విద్యాలయ పాఠశాల విద్యార్థులు ప్లకార్డులను చేతపట్టి.. భెల్ స్టేడియంలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి కమ్యూనిటీ క్లీనింగ్‌పై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరీ, పూర్వ విద్యార్థి పూర్ణిమ మండవ పర్యవేక్షణలో శనివారం అంబేడ్కర్ స్టేడియం చుట్టూ తిరిగి వ్యర్థాలను సేకరించి విద్యార్థులు ఆదర్శంగా నిలిచారు. వాకర్స్ జాగర్స్, అథ్లెటిక్స్‌తో పాటు స్టేడియానికి వచ్చే ప్రతి ఒక్కరిని స్టేడియం ప్రాంగణం.. పరిసరాలను శుభ్రంగా ఉంచే దిశగా ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా స్వచ్ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి జేవీహెచ్‌ఎస్ క్లీన్ అప్ క్రూ పేరిట బృందాన్ని ఏర్పాటు చేసి స్టేడియం పరిసర ప్రాంతమంతా శుభ్రం చేయడంలో చురుగ్గా పాల్గొన్నారు. ప్లేకార్డుల చేతబట్టి స్టేడియానికి వచ్చే వారితో సంభాషిస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కమ్యూనిటీ క్లీనింగ్ కేవలం శుభ్రపరిచే కార్యక్రమం మాత్రమే కాకుండా, ప్రతీ ఒక్కరి బాధ్యత అని తెలిపే విధంగా చేపట్టామన్నారు. ప్రతీరోజు మనం సంచరించే ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటామన్నారు. కాగా విద్యార్థులు చేపట్టిన కార్యక్రమానికి సందర్శకుల నుంచి ఉత్సాహబరితమైన స్పందన లభించింది.



విద్యార్థులకు దంత, వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

మియాపూర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సమాజిక సంక్షేమ కార్యక్రమాలు,సేవలందిస్తున్న సీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం హఫీజ్‌పేట్ డివిజన్ మార్తాండనగర్ మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న 200 మంది విద్యార్థులకు దంత, కంటి పరీక్షలు నిర్వహించారు. ఫౌండేషన్ పాలీ క్లినిక్ సీఈఓ విజయ, డైరెక్టర్ కె.రజని పర్యవేక్షణలో శిబిరంలో 47 మంది విద్యార్థులు పిప్పిపళ్లు, పలువురికి దృషిలోపం ఉన్నట్లు గుర్తించి మందులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్య రక్షణపై అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో డాక్టర్ అజయ్‌రావు, ప్రశాంతి, ఎల్‌వి ప్రసాద్ ఆస్పత్రి నుంచి ఎనిమిది మంది టెక్నీషియన్లు పాల్గొని పరీక్షలు నిర్వహించారు.

ముగిసిన కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్



కార్యక్రమంలో పాల్గొన్న విద్యావేత్తలు, నిపుణులు

రాయదుర్గం, డిసెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్ డిజిటల్ సాధనాలను మాస్టరింగ్ చేయడం గురించి కాదని, ఇది శక్తివంతమైన అంతర్జాతీయ వ్యాపార వాతావరణం కోసం అధ్యాపకులు, నిపుణులను సన్నద్ధం చేయడానికి రూపొందించిందని కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్థ సారథి వర్మ అన్నారు. కొత్తగూడలోని కేఎల్‌హెచ్ బిజినెస్ స్కూల్‌లో ఈ నెల 2న ప్రారంభమైన కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్ శనివారం ముగిసింది. ఇందులో వీసీ పాల్గొని ప్రసంగించారు. అధునాతన డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యాలు, సోషల్ మీడియాలో సమకాలీన ధోరణులలో కెరీర్ ప్రారంభ అధ్యాపకులను ప్రోత్సహించడాని ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, ప్రముఖ నిపుణులు, దేశంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా కేవీఎస్ ఫౌండేషన్ డే వేడుకలు

రాయదుర్గం, డిసెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కేంద్రీయ విద్యాలయంలో శనివారం కేవీఎస్ ఫౌండేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సీఎస్‌ఎఫ్ డైరెక్టర్ డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కేవీఎస్‌లో విద్యాబోధన, విలువలు వంటి వాటి గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో వార్షిక క్రీడా పోటీలను అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కృష్ణసాయి కుమార్ పొదిలి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు తప్పని సరిగా ఏదో ఒక క్రీడ పోటీల్లో పాల్గొనాలని, క్రీడల్లో పాల్గొనడం వల్ల శరీరం దృఢంగా మారి చదువుల్లోను చురుకుగా ఉంటారన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న అతిథులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



వైద్య చికిత్సకోసం చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో లక్షలాది మంది లబ్ధి పొందుతున్నారని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ నడిగడ్డ తండాకు చెందిన వీరేశం అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ. 2.50 లక్షల మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే గాంధీ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎంఆర్‌ఎఫ్ గొప్పవరమన్నారు. ఖరీదైన వైద్యం చేయించుకోలేని వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని, అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. ప్రజా క్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

ఈ ప్రమాదాలకు ఎవరిది బాధ్యత..?

● ప్రమాదకరంగా రోడ్ల సైడ్ బర్మ్‌లు ● గాలిలో వాహనదారుల ప్రాణాలు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): వాహనదారులు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా రోడ్లపై గుంతలు పూడ్చటం, అతి వేగాన్ని నిరోధించడానికి స్పీడ్ బ్రేకర్లను నిర్మించడం లాంటివి చేయాల్సిన ఇంజనీరింగ్ అధికారులు ఈ పనులు సక్రమంగా నిర్వర్తించడంలో అశ్రద్ధ వహిస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. కానీ కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో వాహనదారుల పరిస్థితి మరోలా ఉంది. ఇంజనీరింగ్ అధికారులు


బాపూనగర్‌లో సైడ్ బర్మ్‌లు వేయకుండా వదిలేసిన దృశ్యం

రోడ్డును వేశామా.. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించామా..? అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. రోడ్డును వేసిన అనంతరం రోడ్డుకు సమంగా లెవెలింగ్ పనులు (సైడ్ బర్మ్‌లు) కూడా పూర్తి చేయాల్సి ఉంది. కానీ అవేమీ పట్టించుకోవడంలేదు. వాహనదారులు రాత్రి సమయంలో రెప్పపాటులో అటుగా వెళ్లి ప్రమాదాల బారిన పడి ప్రాణాలను కోల్పోవాల్సిందే. నెలల తరబడి పనులు చేయకుండా కాలయాపన చేస్తున్నారని పలువురు తెలుపుతున్నారు. ఈ విషయంపై పలువురు ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనంలేదని, అనుకోకుండా ప్రమాదాలు జరిగి ప్రాణాలను కోల్పోతే ఎవరు బాధ్యత వహిస్తారని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించి ప్రమాదాలు జరుకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని బాపునగర్ రెండో అడ్డరోడ్డు కనెక్టివిటీని గత సంవత్సరం క్రితం వేసి సైడ్‌బర్మ్‌లు వేయలేదు. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం అంబేద్కర్ విగ్రహం నుంచి చింతల్ వైపు వెళ్లే గ్రౌండ్ సమీపంలో రోడ్డును ఏకంగా ఒక ఫీట్ వరకు వేసి వదిలేశారు అదేవిధంగా చింతల్ డివిజన్ పరిధిలోని ఎంపీఆర్ కన్వెన్షన్ ముఖద్వారం, భగత్‌సింగ్‌నగర్‌లోని అమ్మవారి దేవాలయం రోడ్డు, చింతల్ నుంచి షాపూర్‌నగర్ వెళ్లే చింతల్ సులభ్ కాంప్లెక్స్ ఎదురుగానూ ఇలాగే వదిలేశారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం ప్రధాన గేటు ముందు కూడా ఇదే పరిస్థితి. బాపునగర్‌లోని మొదటి అడ్డరోడ్డులోనూ ఇలాగే ఉంది. జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సుచిత్ర నుంచి కొంపల్లి వైపు వెళ్లే రోడ్డులో ఈ సైడ్ బర్మ్‌లు ప్రమాదకరంగా మారాయి.


అంబేద్కర్ చౌరస్తా నుంచి చింతల్ వైపు వెళ్లే రోడ్డులో ఎత్తుగా ఉన్న రోడ్డు


చింతల్ ఎంపీఆర్ కన్వెన్షన్ ముఖద్వారం సమీపంలో రోడ్డు


కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం గేటు ఎదురుగా ఉన్న రోడ్డు

ప్రమాదాలు జరుగకుండా చేయాలి



విస్తరిస్తున్న నగరంతో పాటే వాహనాల సంఖ్య కూడా భారీగా పెరుగుతోంది. అందుకు అనుగుణంగా రోడ్లను వేస్తున్నప్పటికీ, లెవెలింగ్ పనులు సరిగా చేయడంలేదు. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం నుంచి ఐడీపీఎల్ వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఈ పరిస్థితి నెలకొంది. లెవెలింగ్ చేయించి ప్రమాదాలు జరుగకుండా చేయాలి. - బాల్‌రెడ్డి, చింతల్ వాసి



ఈఎస్‌ఐ ఆసుపత్రి గేటువద్ద నిరసన తెలుపుతున్న రోగులు

సమయపాలన పాటించని సిబ్బంది

● ఇబ్బందులు పడుతున్న రోగులు

షాపూర్‌నగర్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ ఈఎస్‌ఐ డిస్పెన్సరీలో సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ఆసుపత్రికి వచ్చిన రోగులు మండిపడుతున్నారు. శనివారం ఆసుపత్రికి వచ్చిన రోగులకు సమయానికి ముందే డిస్పెన్సరీ మూసి ఉండటంతో గేటు వద్ద నిరసన వ్యక్తం చేశారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలో పనిచేసే కార్మికులు నిత్యం ఆసుపత్రికి వస్తుంటారు. ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించకుండా రోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఆరుగంటల వరకు సమయం ఉన్నా అరగంట ముందే ఆసుపత్రి గేట్లు మూసేసి వెళ్తున్నారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చిన రోగులు నిరాశతో వెనుతిరగాల్సిన దుస్థితి నెలకొంది. ఒక్కోసారి ఆసుపత్రికి వైద్యం కోసం వస్తే నెల రోజుల తిరిగినా సిబ్బంది మందులు లేవని తిప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ళు గడుస్తున్నా అధికారులు, సిబ్బంది పనితీరులో మార్పు రావడం లేదంటున్నారు. ప్రతినెల జీతాలు క్రమం తప్పకుండా తీసుకొంటున్న సిబ్బంది రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించడంలో తాత్సారం చేస్తున్నారని మండిపడుతున్నారు. సిబ్బంది నిర్లక్షంతో పాటు వైద్యులు కూడా సమయపాలన పాటించడంలేదని, నిర్లక్ష్యం విడనాడి పేద కార్మికులకు సకాలంలో సరైన వైద్యసేవలు అందించాలని కోరుతున్నారు.


బాపూనగర్ ఆర్ఎస్‌కే స్కూల్ వద్ద నడిరోడ్డుపై గుంపులుగా కుక్కలు

బాపూనగర్‌లో కుక్కల స్వైర విహారం

కుత్బుల్లాపూర్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాపూనగర్‌లో కుక్కల బెడద తీవ్రంగా మారింది. ప్రధానంగా కాలనీలోని ఆర్ఎస్‌కే స్కూల్, రోడ్ నెంబర్ వన్, తెలంగాణ తల్లి విగ్రహం రోడ్డులో కుక్కలు అధికంగా ఉన్నాయి. సాయంత్రం నుంచి రాత్రి వరకు ఎక్కువగా సంచరిస్తూ అటుగా వెళ్లే వాహనదారులను వెంబడిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. కొందరు తప్పించుకుంటుండగా కొందరు వాహనదారులు కుక్కలు వెంటపడితే సడెన్ బ్రేక్ వేస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కుక్కలను కాలనీ నుంచి తరలించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

18న కబడ్డీ జట్టు ఎంపిక

నిజాంపేట్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ఈ నెల 18న బాచుపల్లి గ్రామంలోని కాసాని కబడ్డీ అకాడమీలో జిల్లాస్థాయి జూనియర్ బాల బాలికల జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్టు కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు సంబంధిత పదో తరగతి మెమో, ఒరిజినల్ ఆధార్‌కార్డుతో మధ్యాహ్నం 3 గంటలకు కబడ్డీ అకాడమీకి చేరుకోవాలని తెలిపారు. వివరాల కోసం 9908205333, 7396749998 నంబర్లను సంప్రదించాలని కోరారు.


సూరారంలో విద్యుత్ దీపాల వెలుగులో చర్చి

క్రిస్మస్‌కు ముస్తాబవుతున్న చర్చిలు

షాపూర్‌నగర్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ పండుగకు ఇంకా కొన్ని రోజులే ఉండటంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చర్చిలు విద్యుత్ దీపాలు, డెకరేషన్‌లతో ముస్తాబవుతున్నాయి. నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్, చింతల్, గాజులరామారం, సూరారం, జీడిమెట, రంగారెడ్డి డివిజన్లలోని పలు చర్చిలు పండుగ వేడుకలకు ముస్తాబు అవుతున్నాయి. క్రైస్తవులకు పవిత్రమైన క్రిస్మస్‌ను దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు.


జగద్గిరిగుట్టలో ముస్తాబయిన ఓ చర్చి


కమాన్‌ను ప్రారంభిస్తున్న కెఎం ప్రతాప్‌గౌడ్

పోటా పోటీగా వెలిసిన ఫ్లెక్సీలు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): కొంపల్లి పురపాలక సంఘం కార్యాలయం ముందు పోటాపోటీగా ఫ్లెక్సీలు వెలిశాయి. మామూలుగా అయితే బల ప్రదర్శన కోసం వీధుల్లో, రోడ్ల మీద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాల్సిన నాయకులు కార్యాలయం ముందు ఏర్పాటు చేయడంతో పలువురు చర్చించుకోవడం జరుగుతుంది. ఎవరైనా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకుంటే ఆగమేఘాల మీద పురపాలక సిబ్బందితో అధికారులు తొలగిస్తారు. నిబంధనల ప్రకారం కార్యాలయం ముందు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయరాదు. పార్టీల నాయకులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంతో అధికారుల నిర్లక్ష్యంతోనే ఇలా జరుగుతోందని, ఇప్పటికైనా ఈ ఫ్లెక్సీలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.


కమాన్‌ను ప్రారంభిస్తున్న కేఎం ప్రతాప్‌గౌడ్

కాలనీ అభివృద్ధి కోసం పనిచేయాలి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని వీరస్వామినగర్‌లో సంక్షేమ సంఘం సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసుకున్న కమాన్, కమ్యూనిటీ హాల్, జీహెచ్ఎంసీ నిర్మించిన సీసీ రోడ్డును ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు కెఎం ప్రతాప్‌గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యులకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం కమ్యూనిటీ హాల్‌కు స్థలం ఇచ్చిన దాత కూన రామచందర్‌గౌడ్, అన్నదాత రవికుమార్‌గౌడ్, రాజ్‌కుమార్‌గౌడ్‌లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు అప్పల నాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌యాదవ్, కోశాధికారి రామన్న, సంయుక్త కార్యదర్శి వెంకట్ రమణ, సభ్యులు, సలహాదారులు పాల్గొన్నారు.

యూటర్న్‌తో ట్రాఫిక్ జామ్

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ఎన్‌హెచ్-44 రహదారిపై ఫ్లై ఓవర్ పనులు జరుగుతున్నాయి. దీంతో హైవే పై వాహనదారులు యూటర్న్ తీసుకునేందుకు ఏర్పాట్లు చేశారు. దీంతో దూలపల్లి జంక్షన్ నుంచి వచ్చే వాహనాలు జాతీయ రహదారి 44 నుంచి వెళ్లే వాహనాలు యూటర్న్ దగ్గరగా ఉండడంతో ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఏర్పాటు చేసిన యూటర్న్‌ను ఇంకా ముందుకు ఏర్పాటు చేస్తే, దూలపల్లి నుంచి వచ్చే వాహనాలు అక్కడ నుంచి తిప్పుకొని, సుచిత్రా వైపుకు వెళ్లవచ్చు. కానీ దూలపల్లి చౌరస్తా నుంచి వచ్చే వాహనాలు సుచిత్రా వైపు వెళ్లేందుకు యూటర్న్ దగ్గరగా ఉండటంతో ట్రాఫిక్ జామ్ అవుతుందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. పోలీసులు యూటర్న్‌ను వేరే దగ్గర ఏర్పాటు చేయాలని వాహనదారుల కోరుతున్నారు.


జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్



వారోత్సవాల బ్యానర్

ఇంధన పొదుపు వారోత్సవాలు

దుండిగల్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన సంస్థ ఆధ్వర్యంలో ఇంధన పొదుపు వారోత్సవాలు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో ప్రారంభమైయాయి. శనివారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు జరుగుతాయని రెడ్కో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మేనేజర్ కె.పవన్‌చంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాన చౌరస్తాలో బ్యానర్లు కట్టడం, కరపత్రాల పంపిణీ చేయడం జరుగుతుందని, ఇంధనం పొదుపుపై పలు సూచనలు, సలహా తెలియచేస్తారని తెలిపారు.

వ్యక్తి అదృశ్యం


నూకలక శ్రీకర్

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): కొంపల్లికి చెందిన నూకల శ్రీకర్ శుక్రవారం బ్యాంక్‌కు వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదు. దీంతో చుట్టు పక్కల తెలిసిన వారిని అడిగినా అతని ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శ్రీకర్ వంటిపై బ్లాకలర్ టీషర్టు, గ్రే కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే 8712663248, 9490316042 నంబర్లుకు సమాచారం ఇవ్వాలని కోరారు.

రోడ్డుపై ఇసుక, కంకరను తొలగించాలి


రహదారిలో పోసిన ఇసుక

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపల్‌లో ఇంటి నిర్మాణ సామాగ్రిని రోడ్డుపైనే వేస్తుండటంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ కార్యాలయం నుంచి దూలపల్లికి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే శివాలయం వెనకాల ఇసుక, కంకర పోశారు. దీంతో శివాలయం మూలమలుపు వద్ద స్కూల్ బస్సులు, కార్లు వస్తే మలుపు తిప్పడానికి ఇబ్బందిగా మారుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇసుక, కంకర రహదారిపై ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ విషయాన్ని ఇంటి నిర్మాణదారునికి తెలియజేసినా పట్టించుకోవడం లేదని, ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలా తయారైందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిపై పోసిన ఇసుక, కంకరను అధికారులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

రాకపోకలకు ఇబ్బంది

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి వెంకన్న హిల్స్‌లోని దోనె రామ్మోహన్‌రావు ఇంటి ఎదురు రోడ్డుపై స్థానికులు ఇంటి


రోడ్డుపై వేసిన నిర్మాణ సామాగ్రి

నిర్మాణ సామాగ్రి(ఇసుక, కంకర)ను వేసి వదిలేశారు. నెలల తరబడి రోడ్డుపై ఇసుక ఉండటంతో రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు, సంక్షేమ సంఘం ప్రతినిధులు స్పందించి రోడ్డుపై ఇసుకను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

ఇక్కడ ఆయానే అంగన్‌వాడీ టీచర్

నిజాంపేట్ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ లేక ఇక్కట్లు

నిజాంపేట్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ గ్రామంలో పాత గ్రామ పంచాయితీ పక్కనే ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి గత ఏడెనిమిది సంవత్సరాలుగా అంగన్‌వాడీ టీచర్ లేదు. అప్పటి నుంచి ఆయానే టీచర్‌గా మారి పిల్లలకు విద్యనందిస్తోంది. అలాగే ప్రభుత్వపరంగా రావాల్సిన సౌకర్యాలనూ కల్పిస్తోంది.



నిజాంపేట్‌లో అంగన్‌వాడీ కేంద్రం

అంగన్‌వాడీ కేంద్రంలో నిజాంపేట్‌కు చెందిన బోయి యాదమ్మ గత పదిహేను సంవత్సరాల నుంచి ఆయాగా పని చేస్తుంది. టీచరు నియమించకపోవడంతో ఆమె అన్నీ తానై అంగన్‌వాడీని నడిపిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి టీచర్‌ను నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

తాగు నీటి సౌకర్యం లేదు



అంగన్‌వాడీ కేంద్రంలో గత సంవత్సరం నుంచి నల్లా కనెక్షన్ లేక నీటి కోసం ఇబ్బంది పడుతున్నాం. అంగన్‌వాడీ కేంద్రంగా ఉన్న ఇతరుల ఇళ్ల నుంచి నీరు తెచ్చుకొని పిల్లల వంట కొరకు వినియోగిస్తున్నా. మున్సిపల్ అధికారులు ఈ విషయమై దృష్టి సారించి, అంగన్‌వాడీ కేంద్రానికి నీటి సరఫరాను ఇప్పించడంతో పాటు, టీచరును కూడా నియమించాలని కోరుతున్నాను.
- యాదమ్మ, ఆయా

కొంపల్లిలో క్రిస్మస్ వేడుకలు







కొంపల్లిలోని ఓ చర్చిలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చర్చిలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

నిరు పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి

● శివాజీరాజు


శివాజీరాజుకు పూలమొక్కను అందజేస్తున్న నాయకులు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ఇటీవల క్షత్రియ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన పొత్తూరి శివాజీరాజును కొంపల్లి పురపాలక సంఘంలోని ఎన్‌సీఎల్ కాలనీ, ఆయన నివాసంలో పలు కుల సంఘాల నాయకులు, అభిమానులు శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాలు అన్ని కులాల్లోని నిరు పేదలకు అందేలా కృషిచేస్తానని శివాజీ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వడ్డెర జిల్లా అధ్యక్షులు శివరాత్రి బాలయ్య, దుండిగల్ వడ్డెర సంఘం అధ్యక్షులు వల్లబు తిరుపతి, కె.రాజు, కృష్ణంరాజు, కరుణాకర్ పాల్గొన్నారు.

స్వెట్టర్లకు భలే గిరాకీ

షాపూర్‌నగర్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): రోజురోజుకు చలితీవ్రత అధికమవుతోంది. దీంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ప్రధాన రహదారులు, కూడళ్లలో స్వెట్టర్ల దుకాణాలు వెలిశాయి. చలి నుంచి కాపాడుకొనేందుకు స్వెట్టర్ల కోసం ప్రజలు క్యూలు కడుతున్నారు. ఈ సీజన్‌లో వెచ్చగా ఉండే దుస్తులు ధరిస్తే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

షాపింగ్ మాల్స్‌లో స్వెట్టర్లు వేల రూపాయల్లో ఉండగా, రోడ్ల పక్కన రూ.200 నుంచి వెయ్యి రూపాయల మధ్య లభిస్తున్నాయి. సైజుల్ని, నాణ్యతను బట్టి ధరలు నిర్ణయించి విక్రయాలు జరుపుతున్నారు.

రోడ్ల పక్కన అమ్మకాల జోరు

పేదలు, మధ్య తరగతి వారు చలి నుంచి రక్షణ పొందేందుకు రోడ్ల పక్కన విక్రయించే స్వెట్టర్‌లను కొనుగోలు చేస్తున్నారు.

సీజన్‌లో ఓ నాలుగు రూపాయలు మిగులుతాయి

ఈ సీజన్‌లో స్వెట్టర్ల డిమాండ్ బాగానే ఉంది. స్వెట్టర్ల సైజు, క్లాత్‌ను బట్టి ధరలు వేర్వేరుగా ఉంటాయి. ఈ సీజన్‌లోనే మాకు నాలుగు రూపాయలు మిగులుతాయి. తర్వాత సంవత్సరం అంతా ఖాళీగానే ఉంటున్నామని ఓ దుకాణదారు తెలిపారు.


సంచార స్వెట్టర్ల విక్రయాలు

చలిబారిన పడకుండా చూసుకోవాలి



ఈ సీజన్‌లో చిన్న పెద్ద అనే తేడాలేకుండా ప్రతిఒక్కరూ జాగ్రత్తలు తీసుకొంటే అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చు. ఉన్నితో చేసిన స్వెట్టర్లను ఉపయోగించడం మంచిది. వృద్ధులు, చిన్నపిల్లలు చలిబారిన పడకుండా చూసుకోవాలి. చలికాలంలో సాధ్యమైనంత వరకు వేడిగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. అనారోగ్యానికి గురైతే తక్షణమే వైద్యుని సంప్రదించాలి.
- డాక్టర్ నవనీత, పీహెచ్‌సీ ఇన్‌చార్జి, షాపూర్‌నగర్